

హైదరాబాద్ వార్త

# పెరుగుతున్న చలి తీవ్రత

-పడిపోతున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్, నవంబరు 19 (ప్రభాతవార్త)**
నగరంలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతుంది. కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. మూడు రోజులుగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో చలి గాలుల తీవ్రత పెరిగింది.రంగారెడ్డి జిల్లా చౌదరిగూడెంలో 12.2 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాబాద్లో 12.6 డిగ్రీలు, మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లిలో 13.8 డిగ్రీలు, కుత్బుల్లాపూర్,శామీర్పేటలో 14.4 డిగ్రీలు, అత్యల్పంగా 12.2 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మన్నెగూడలో 12.2డిగ్రీలు, వికారాబాద్లో 12.7 డిగ్రీల ఉష్ణోగ్రత అత్యల్పంగా నమోదైంది. హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాజేంద్రనగర్లో 13.3డిగ్రీలు, బేగంపేటలో 17.5డిగ్రీలు, దుండిగల్లో 17.8డిగ్రీలు, హయత్నగర్లో 16.6డిగ్రీలు, హకీంపేటలో 15.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత మూడు రోజులుగా చలి గాలుల తీవ్రత పెరగడంతో రాత్రి వేళల్లో ముఖాలకు మాస్కులు లేకుండా బయటకు రాలేని పరిస్థితి నెలకొన్నాయి. చలి తీవ్రత పెరగడంతో మార్నింగ్ వాకింగ్ చేసే వారి సంఖ్య తగ్గింది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉదయమే పనుల కోసం వెళ్లే ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

## అజంపుర ప్రభుత్వ పాఠశాల జిల్లాకు రోల్ మోడల్గా నిలవాలి

-విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలి
-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



పాఠశాల విద్యార్థినీలతో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి

**హైదరాబాద్, నవంబర్ 19,(ప్రభాతవార్త):**
నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు, సమాజ నిర్మాతలు అని, యువత శారీరకంగా దృఢంగా, ఆరోగ్యంగా, ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఈమేరకు మంగళవారం అంబర్ పేట్ నియోజకవర్గంలోని ఆజంపూర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల టాయిలెట్లో నాప్కిన్ దహన యంత్రము ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆజంపురా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లాకు రోల్‌మోడల్‌గా నిలపాలని పిలుపునిచ్చారు. రుతుక్రమం ప్రకృతి పరమైన చర్య అని దాని గురించి అపోహ, అపనమ్మకాలు, మూఢనమ్మకాలు వీడనాడాలని అన్నారు. యంగిస్తాన్ ఫౌండేషన్ ద్వారా అజాంపూర ప్రభుత్వ పాఠశాలలోని టాయిలెట్‌లో బాలికల కోసం ఇన్సినరేటర్ (నాప్కిన్ దహన యంత్రం) సురక్షితమైన రుతుస్రావం కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ యంత్రమును బాలికలు ప్రతి ఒక్కరూ వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. ఏమైనా మరమ్మతులు వస్తే వెంటనే తెలియజేసి బాగు చేయించాలన్నారు. ఆజంపుర పాఠశాలలో హెల్త్ క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. హైదరాబాద్ జిల్లాలోని 384 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో హెల్త్ క్లబ్ ఏర్పాటు కు ఈ పాఠశాల రోల్ మోడల్‌గా నిలవాలన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందన్నారు. మనం మంచిగా ఉండి పదిమందికి ఆదర్శంగా నిలవాలి అన్నారు. టిఎస్ఐసి, అల్టిమేట్రిక్, యంగిస్తాన్ ఫౌండేషన్ ఆదర్శంగా ఉండి ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల కోసం ఇన్సినిరేటర్‌ల ఏర్పాటు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలోని హెల్త్ క్లబ్ అంబాసిడర్ లకు శాలువా కప్పి కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ఆర్.రోహిణి, ప్రత్యేక అధికారి జిఎం ఇండస్ట్రీస్ పవన్ కుమార్, డిప్యూటీ ఐఓఎస్ నిజాముద్దీన్, డిప్యూటీ ఈవో విజయ, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, తాసిల్దార్ వీరాబాయి,యంగిస్తాన్ ఫౌండేషన్ అరుణ్ ఎలమటి, టిసిఐసి కృతిక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

# డీజిల్..హడల్

-గ్రేటర్‌లో పెరుగుతున్న డీజిల్ పొల్యూషన్
-వాతావరణంలో పెరుగుతున్న నైట్రోజన్ ఆక్సైడ్
-నిత్యం నగరంలో 40లక్షల లీటర్ల డీజిల్ వినియోగం
-డొక్కు వాహనాల్లో 70 శాతమే మండుతున్న డీజిల్
-పొగతో ఉక్కిరిబిక్కిరవుతోన్న సిటిజన్లు

**హైదరాబాద్, నవంబరు 19 ప్రభాతవార్త**
గ్రేటర్‌లో డీజిల్ పొగ సిటీజనులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. డొక్కు వాహనాలు విడదల చేస్తోన్న ఉద్గారాల్లో నైట్రోజన్ ఆక్సైడ్ మోతాదు రోజు రోజుకూ పెరుగుతుండడంతో శ్వాసకోశ సమస్యలు అధికమవుతున్నాయి.ఇంజిన్ సామర్థ్యం సరిగా లేని వాహనాల్లో వినియోగిస్తున్న డీజిల్ 70 శాతమే వినియోగం జరుగుతోంది. దీంతో భారీగా పొగ వెలువడుతోంది. ప్రధానంగా ఆర్టీసీ బస్సులు, ట్రక్కులు, కార్లు, జీపులు,ఆటోట్రాలీలు, సెవన్ సీటర్ ఆటోలు ఇతర డీజిల్ ఆధారిత వాహనాలు ఈ జాబితాలో ఉన్నాయి.నగరంలో సుమారు 65లక్షల వాహనాలుండగా వీటిల్లో నిత్యం సుమారు 40లక్షల లీటర్ల డీజిల్, మరో 50లక్షల లీటర్ల పెట్రోలు అవసరం.డీజిల్ ఆధారిత వాహనాలు సుమారు 30 లక్షల వరకు ఉన్నాయి. వీటిలో వినియోగిస్తున్న డీజిల్ మొత్తం మండకపోవడంతో మిగిలిన నైట్రోజన్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, ధూళికణాలు గాలిలో కలుస్తున్నాయి. మహానగరంలో డీజిల్ వాహనాల నుంచి వెలువడుతున్న కాలుష్యంలో ప్రధానంగా నైట్రోజన్ ఆక్సైడ్లున్నాయి. దేశరాజధాని ఢిల్లీలో ప్రతిరోజూ సగటున 63.74 టన్నుల మేర నైట్రోజన్ ఆక్సైడ్లు వెలువడుతుంగా గ్రేటర్ నగరంలో 69.51 టన్నులు ఉత్పన్నమౌతున్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పేర్కొంటున్నారు.

**నైట్రోజన్ ఆక్సైడ్లతో ఉక్కిరిబిక్కిరే..**
-నైట్రోజన్ ఆక్సైడ్ల తీవ్రత పెరిగితే పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
-నైట్రోజన్ ఆక్సైడ్లు గాలిలోని ఓలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్ల (వీఓసీ)తో చర్యలొంది భూమిపై ఓజోన్ స్థాయిని పెంచుతాయి.
-ఆమ్ల వర్షాలు, పొగ మంజుకు కారణమవుతున్నాయి.
-మొక్కల ఎదుగుదలను అడ్డుకుంటాయి.
-వీటి తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతంలో దీర్ఘకాలికంగా గడిపితే మనిషి ఊపిరితిత్తుల పొరలు దెబ్బతినే ప్రమాదముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.
-రోగ నిరోధక శక్తి కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఫలితంగా శ్వాసకోశ వ్యాధులైన బ్రాంకైటిస్, ఆస్తమా,దగ్గు తదితర వాటికి దారి తీసే అవకాశముందని స్పష్టం చేస్తున్నారు.
-నిత్యం నగర పర్యావరణంలోకి అతి సూక్ష్మ ధూళి కణాలు (పిఎం2.5), సూక్ష్మధూళి కణాలు (పిఎం10), సల్ఫర్ డయాక్సైడ్,కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు తదితర 40 రకాల కాలుష్య ఉద్గారాలు విడుదలవుతున్నాయి.
-ఇటీవల కాలంలో గతంతో పోలిస్తే నైట్రోజన్ ఆక్సైడ్ల తీవ్రత రోజురోజుకీ పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

**డీజిల్ పొగ..సెగను అరికట్టాలిలా..**
-పదిహేనేళ్లకు పైబడిన వాహనాలను రోడ్డెక్కకుండా చూడాలి.
-భారీగా పొగ వెదజల్లుతున్న వాహనాలను ఆర్టీఏ, ట్రాఫిక్ అధికారులు సీజ్ చేయాలి.
-ప్రతీ వాహనానికి ఏటా కాలుష్య తనిఖీలు విధిగా నిర్వహించాలి.
-గ్రేటర్ పరధిలోని సుమారు 560 పెట్రోలు బంకుల్లో ఇంధన నాణ్యతపై నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలి. కల్తీ అనవాళ్లుంటే బంకులను సీజ్ చేయాలి.

# ఆహార కల్తీపై బల్దియా ఫోకస్

- ప్రత్యేక యాప్ ద్వారా అధికారుల మానిటరింగ్
- హోటళ్లు, రెస్టారెంట్లు స్ట్రీట్ వెండర్లపై ప్రత్యేక దృష్టి
- ఒక్కో ఫుడ్ఇన్‌స్పెక్టర్‌కు రోజుకు 20హోటళ్లు టార్గెట్
- కల్తీ తేలితే మొదటగా నోటీసులు..ఆతర్వాత హోటల్ మూసివేత



**హైదరాబాద్,నవంబర్ 19,ప్రభాతవార్త:**
ఆహార కల్తీపై బల్దియా స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇటీవల నగరంలోని పలు హోటళ్లలో కల్తీ ఆహారం అమ్ముతున్నట్లు తేలడం,దాటిని తిని ఆనారోగ్యంతో పాటు, చనిపోతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఈనేపథ్యంలో భాగ్యనగరంలో ఎలాగైనా కల్తీఆహారాన్ని అరికట్టాలన్న లక్ష్యంతో జిమెచ్ఎంసి ప్రణాళికలు రచిస్తుంది. ఈనేపథ్యంలో ప్రత్యేక ప్రత్యేక యాప్ తీసువచ్చి దాని ద్వారా హోటళ్లలో నిత్యం తినిఖీలు చేసి చేసే తనిఖీలను సైతం ఉన్నతాధికారులు పర్యవేక్షించేలా ప్లాన్ చేస్తుంది. అందుకు 23మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ..ఆరుగురి పర్యవేక్షక అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఫిర్యాదు వచ్చిన హోటళ్లతోపాటు కల్తీ జరగుతున్నట్లు అనుమానం ఉన్నహోటళ్లను సైతం తనిఖీ చేసేందుకు సిద్దమైంది. తనిఖీల్లో హోటళ్లలో కల్తీ అని తేలితే మొదటగా వారికి నోటీసులు ఇచ్చి జరిమానా విధించనున్నారు. ఆ తర్వాత మళ్ళీ పట్టుబడితే ఆహోటల్ మూసేందుకు సైతం వెనకాబోమయని అవసరమైతే జైలు శిక్ష పడుతుందని ఓ జిహెచ్ఎంసి ఉన్నతాధికారి తెలిపారు.

**మరిగించిన నూనెలు,ఫుడ్ కలర్స్ పై ప్రత్యేక దృష్టి ..**
నగరంలో అధికారికంగా ట్రేడ్ లైసెన్స్ తీసుకుని నడిపిస్తున్న ఆహార విక్రయ కేంద్రాలు 25నుంచి 30వేలు ఉంటే ... అనధికారికంగా దాదాపు 2లక్షల పైనే ఉన్నాయి. అందులో చిన్నచిన్న హోటళ్లు, టిఫిన్‌సెంటర్లు, కర్రీ పాయింట్స్, ఫ్రైడ్ ఫుడ్ ఇలా చాలావరకు ఉన్నాయి. వీటిల్లో వాడే నూనె నుంచి ఇతర ఆహార పదార్థాలు నిత్యం కల్తీతోనే ఉంటున్నాయి. కొన్ని హోటళ్లు, బార్అండ్ రెస్టారెంట్లలో పదులసార్లు మరిగించి.. వాడిన నూనెనే మళ్లీమళ్లీ వాడుతున్నట్లు అధికారులు తనిఖీల్లో భయపటపడుతునంది. అలాగే హోటళ్లలో ఆహారపదార్థాలపై వాడేఫుడ్‌కలర్స్ పైనా దృష్టిపెట్టనున్నారు. ఈఫుడ్ కలర్స్ లో చాలా వరకు క్యాన్సర్ కారకాలు ఉంటున్నాయి. ఈనేపథ్యంలో వీటినిపై బల్దియాఫుడ్‌సేఫ్టీ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టారు. ఫుడ్‌కలర్స్ వాడే హోటళ్లపైనా చర్యలు తీసుకోనున్నారు. ఈకలర్స్ వల్ల తెలియకుండా అనా రోగ్యం బారినపడుతున్న వారు దాదాపుగా 20నుంచి 40శాతం వరకు ఉంటున్నారు. ఈకలర్ కోటింగ్ కారణంగా గుండెజబ్బు సమస్యలు వస్తాయని వైద్యులు తెలుపుతున్నారు.

**అధికారులు నిర్లక్ష్యం చేస్తే వేటే..**
ఆహార కల్తీలపై దృష్టిపెట్టిన జిహెచ్ఎంసి 23 మంది ఫుడ్ ఇన్స్పెక్టర్లతో పాటు మరోఆరుగురు పర్యవేక్షణ అధికారుల సిద్ధం చేసింది. ఇప్పటికే విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు నలుగురు అధికారులను సస్పెండ్ చేసింది.. దీంతో త్వరలో జరిగే తనిఖీల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వేటుతప్పదని అధికారులు చెప్పున్నారు... ప్రత్యేక యాప్‌ద్వారా అధికారులు ఎలాంటి అవినీతికి పాల్పడకుండా పకడ్బందీగా ఉంటుందని జిహెచ్ఎంసి అధికారులు తెలుపుతున్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్లతోపాటు ఐదుగురు డిసిగ్నేటెడ్ అధికారులు, ఒక అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఉంటారు. వీరిని మిగతా ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారు. అలాగే తనిఖీలపై ఎప్పటికప్పుడు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబరితికి సమాచారం ఇవ్వనున్నారు.. అలాగే స్ట్రీట్ వెండర్స్‌కు లైసెన్స్ ఉందా లేదా అన్న విషయంతో కూడా పర్యవేక్షించనున్నారు.

# ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా అధికారులు పనిచేయాలి

-ప్రజావాణి ఫిర్యాదులను 15రోజుల్లోగా పరిష్కరించాలి
-మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మేయర్‌గద్వాల్ విజయలక్ష్మీ తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 19, (ప్రభాతవార్త):**
ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను 15 రోజులోగా పరిష్కరించాలని జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులకు సూచించారు. ఈమేరకు మంగళవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, హెచ్ ఓ డి లతో ప్రజావాణి, మై జీహెచ్ఎంసీ యాప్, ట్విట్టర్, ఆన్ లైన్ ఫిర్యాదుల పరిష్కారం పై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ స్థాయిలో ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్ పైన ఫిర్యాదులు వస్తున్నాయని, అందుకు గల కారణాలు సంబంధిత అధికారులను అడిగారు. ఫిర్యాదుల పరిష్కారంపై విశ్లేషిస్తూ, టౌన్ ప్లానింగ్ కు సంబంధించి ప్రారంభ దశలోనే ఫిర్యాదు వచ్చినట్లయితే ఎంక్వయిరీ, తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించడానికి ప్రాధాన్యత నివ్వాలని ప్రజల విశ్వాసాన్ని నిలుపుకునేలా అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో చూడాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదులను పరిష్కరించడం పై దృష్టి పెట్టాలని సూచించారు. సమస్య పరిష్కరించ గలిగినదైతే వారంలోగా పరిష్కరించాలని, పరిష్కారం కాలేనిదైతే అందుకు గల కారణాలను ఫిర్యాదుదారుకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా మై జీహెచ్ఎంసీ యాప్, ట్విట్టర్, ఆన్ లైన్ లో వస్తున్న ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా వెంటవెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, స్నేహ శబరీష్, సుభద్ర దేవి, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, సరోజ, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, రవి కిరణ్, ఉపేందర్ రెడ్డి, సిఎంహెచ్వో పద్మజారాణి, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

# కంటతడి పెట్టించే సన్నివేశం

-తండ్రిని చూసి భావోద్వేగానికి గురైన కూతుళ్లు
-మాతృదేవోభవ అనాధాశ్రమానికి అన్నదానం చేయడానికి వెళ్లి తండ్రిని గుర్తుపట్టిన కూతుళ్లు



బాలయ్యను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న గట్టు గిరి

**హైదరాబాద్, నవంబరు 19 ప్రభాతవార్త**
ఆస్తుల కోసం కన్న తల్లిదండ్రులనే కాటికి పంపుతున్న నేటి సమాజంలో.. తాజాగా ఓ ఘటన అందరిని కంటతడి పెట్టించింది. ఆరేళ్ల తర్వాత తండ్రిని అనాథాశ్రమంలో చూసిన ఇద్దరు కూతుళ్లు భావోద్వేగానికి గురయ్యారు. ఈ ఘటన హైదరాబాద్ మాతృదేవోభవ అనాథాశ్రమంలో జరిగింది. నాదర్‌గుల్ మాతృదేవోభవ అనాథాశ్రమంలో ఎందరో అనాథలకు ఆశ్రయం ఇస్తుంది. సుమారు 130 మందిని అనాథలు ఇందులో ఉంటున్నారు. అయితే ఆరు సంత్సరాల క్రితం మతిస్థిమితం కోల్పోయి జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో మహబూబ్‌నగర్ జిల్లా లింగాల తాలూక బాకారం గ్రామానికి చెందిన బాలయ్య అనే వ్యక్తిని మాతృదేవోభవ అనాథ ఆశ్రమం నిర్వాహకులు ఆశ్రయం కల్పించారు. అప్పటి నుంచి బాలయ్య అక్కడే ఉంటున్నాడు.అయితే గతనెల మాతృదేవోభవ అనాథాశ్రమానికి వచ్చి తన తండ్రి తప్పిపోయాడని, మతిస్థిమితం లేదని, తండ్రికోసం గాలిస్తున్నట్లు బాలయ్య కూతురు దివ్వ తెలిపింది. అయితే తాజాగా బాలయ్య కూతుర్లు ఇద్దరు మాతృదేవోభవ అనాథాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. మతిస్థిమితం కోల్పోయి ఆరేళ్లుగా అక్కడే ఉంటున్న తండ్రిని చూసి కూతుళ్లు గుర్తుపట్టారు. 130 మందిలో తండ్రిని చూసిన ఇద్దరు కూతుళ్లు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. నాన్న అంటూ దగ్గరకు వెళ్లారు. అయితే బాలయ్య వాళ్లను చూసి భయాందోళన చెందాడు. ఆశ్రమంలో ఉన్న వ్యక్తి భయపడాల్సిన అవసరం లేదు.. వీళ్లు నీ కూతుళ్లే అనడంతో.. కాసేపు కూతుళ్లు, మనవళ్లతో బాలయ్య ఆనందంగా గడిపాడు. బాలయ్యను ఇంటికి తీసుకుని వెళతామని చెప్పడంతో ఆశ్రమ నిర్వాహకులు పలు కండిషన్స్ పెట్టి బాలయ్యను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటన చూసి వారందరూ.. ఇలాంటి కూతుళ్లు ఉంటే చాలు ఆ తండ్రి జీవితం ధన్యమే అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## మలక్ పేట మార్కెట్‌లో అగ్ని ప్రమాదం

-రూ.20 లక్షల ఆస్తి నష్టం



మార్కెట్‌లో అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించిన చైర్మన్ చెకోలెకార్ లక్ష్మీ,అధికారులు దామోదర్, చిలుక నరసింహారెడ్డి తదితరులు

**మలక్ పేట ,నవంబర్ 19, ప్రభాతవార్త:** మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్లో లోని ఓ పేపర్ గ్లాస్ గోదాంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. దీనికి సంబంధించిన వివరాలను మలక్ పేట ఫైర్ స్టేషన్ ఇంచార్జ్ ఆఫీసర్ అంజిరెడ్డి తెలిపారు. మార్కెట్లోని ఎస్. ఎస్ పేపర్ గ్లాస్ గోదాములో మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించడంతో స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో మలక్పేట ఫైర్ స్టేషన్ ఇన్చార్జ్ అంజిరెడ్డి సిబ్బందితో కలిసి సంఘటన ప్రాంతానికి చేరుకుని మంటలను ఆర్పివేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాం పక్కనే చెత్త ఉండడం వల్ల దానిలో నిప్పురవ్వలు ఏర్పడి అగ్ని ప్రమాదం సంభవించి ఉండవచ్చునని భావిస్తున్నామని తెలిపారు. గోదాము నిర్వాహకులు రాజేష్ అగర్వాల్ మాట్లాడుతూ సుమారు 20 లక్షల విలువ చేసే పేపర్ గ్లాసులు ఉన్నాయని తెలిపారు. అగ్నిప్రమాదంలో 20 లక్షల పేపర్ గ్లాసులు దగ్ధమయయ్యాని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకోలేకర్ లక్ష్మి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకలేకోర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, ఎస్ జి ఎస్ దామోదర్, గ్రేడ్1 కార్యదర్శి చిలుక నరసింహారెడ్డి, డైరెక్టర్లు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

## ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం భూ సేకరణ

**హైదరాబాద్, నవంబర్ 19,(ప్రభాతవార్త):**
ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ప్యారడైజ్ జంక్షన్ నుండి శామీర్ పేట్ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు, ప్యారడైజ్ జంక్షన్ నుండి డైరీ ఫామ్ వరకు నిర్మించానున్న ఎలివేటెడ్ కారిడార్ భూ సేకరణ కోసం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ కలెక్టర్లు, సబ్ రిజిస్టర్లు, సర్వేయర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన రెవెన్యూ గ్రామాల వారీగా భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి,డిఆర్ఓ వెంకటాచారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సబ్ రిజిస్టర్లు, సర్వేయర్ లు తదితరులు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్‌లో కారు బీభత్సం

**పంజగుట్ట, నవంబర్ 19 (ప్రభాతవార్త):**
బంజారాహిల్స్ లో అతివేగంగా కారు నడుపుతూ అదుపుతప్పి డివైడర్ వద్ద ఉన్న పోల్‌ను ఢీకొట్టి బీభత్సం సృష్టించిన సంఘటన బంజారాహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో బంజారాహిల్స్ లో అతివేగంగా కారువచ్చి డివైడర్ పక్కనే ఉన్న పోల్‌ను ఢీకొంది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. వెంటనే ఘటనా సంథలం నుండి డ్రైవర్ పారిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని ప్రమాదం జరిగిన తీరును గమనించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని కేసునమోదు చేసుకున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను ఆఫీసులకు తరలించే కారుగా పోలీసులు గుర్తించారు. ర్యాష్ డ్రైవింగ్ వల్లే ప్రమాదం జరిగిందని బంజారాహిల్స్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బంగారు ఆభరణాల రికవరీ,నిందితుల అరెస్ట్

**పంజగుట్ట, నవంబర్ 19 (ప్రభాతవార్త):**
జూబ్లీహిల్స్ పోలీసులు బంగారం,వెండి,వజ్రాల ఆభరణాలను చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్54లో మహాలక్ష్మి సిల్క్స్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి సంస్థలో దొంగతనానికి పాల్పడ్డాడు. యాజమాన్యం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో సంస్థలో పనిచేసే వాచ్‌మెన్ దొంగతనానికి పాల్పడినట్లు గురినతంచారు. విచారణ అనంతరం వాచ్‌మెన్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని వద్ద నుండి 10 లక్షల విలువచేసే ఆభరణాలను రికవరీ చేశారు.వాచ్‌మెన్ రేవు సురేష్‌తో పాటు అతనికి సహకరించిన పల్లారావు, సుబ్బారావు,శాంతీలాల్‌లను అదుపులోకి తీసుకున్నారు.వారివద్ద నుండి బంగారు, సిల్వర్,వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ పదిలక్షల వరకు ఉంటుందని పోలలీసులు తెలిపారు.నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## ఫ్లాట్‌ను రెంట్‌కు ఇస్తానని లక్షల్లో మోసం..

**కొంపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త**
ఓ వ్యక్తి తన ఫ్లాట్ రెంట్‌కు ఇస్తానని ఒక ఆన్‌లైన్ యాప్‌లో పోస్ట్ చేసి, అడ్వాన్స్ కింద లక్షల్లో డబ్బులు వసూలు చేసిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడైన పట్నం శివ శంకర్ సులభంగా డబ్బులు సంపాదించుట కొరకు నిజాంపేట్, బండారి లే అవుట్‌లో, రోడ్ నంబర్ 10ఏలో గల పాండురంగా అక్రెడ్‌లో ఫ్లాట్ నంబర్ 304ను రెంట్‌కు ఇస్తానని 99 ఎకర్స్ అనే ఆన్‌లైన్ యాప్‌లో గత ఆగస్ట్ నెలలో పోస్ట్ పెట్టాడు. శివ శంకర్‌తో పాటు అతని భార్య మాధవి, అతని అల్లుడు లోకేశ్‌లు కలిసి ఎక్కువ మంది దగ్గర అడ్వాన్స్ కింద డబ్బులు తీసుకొని వారిని నమ్మించి మోసగించారు. ఇలా 17 మంది దగ్గర నుండి మొత్తం 5లక్షల రూపాయల వరకు బాధితుల నుండి తన ఫోన్ పే నంబర్‌కి డబ్బులు వేయించుకుని తన ఫ్లాట్‌ను ఎవరికి రెంట్‌కు ఇవ్వకుండా మెసగించాడు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో బాచుపల్లి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి శివ శంకర్‌ని అరెస్టు చేశారు. నిందితుడిని చాకచక్యంగా అరెస్టు చేసినందుకుగాను కూకట్‌పల్లి ఏసీపీ బాచుపల్లి ఎస్‌హెచ్ఓ, సిబ్బందిని అభినందించారు.

## ఆటోమేటిక్ కంట్రోలర్ సిస్టమ్‌తో తప్పనున్న సిగ్నల్ కష్టాలు.

**బేగంపేట నవంబరు 19,ప్రభాతవార్త :** నగరంలో ఇక ముందు రెడ్ సిగ్నల్ వల్ల నిల్చిపోయే వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఆధునిక వెహికల్ అడాప్టివ్ కంట్రోలర్ సిస్టమ్(వీఏసీ)తో ఇక ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులకు కష్టాలు కొంతమేర తగ్గనున్నాయి.ఈ మేరకు మహంకాళీ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఉపాశంకర్ మీడియాకు వివరాలు తెలియజేసారు.నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఉందని,కొన్ని సందర్భాల్లో గ్రీన్ లైట్ పడిన దారిపైన వాహనాల రాకపోకలు లేని సమయంలో రోడ్డు ఖాళీగా ఉంటుందని,ఆ సమయచంలో అవతలి వైపు ఉన్న దారిలో రెడ్ సిగ్నల్ కారణంగా నిల్చిపోయిన వాహన దారులు తమ సిగ్నల్ పడేవరకు ఆగాల్సి ఉండేదన్నారు.ఆటో మేటిక్ కంట్రోలర్ సిస్టమ్ ద్వారా ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్న దారిలోని రెడ్ సిగ్నల్‌ను ఆటోమేటిక్‌గా గ్రీన్ సిగ్నల్‌గా మార్చే అధునాతన సిస్టమ్ ఇపుడు అందుబాటులోకి వచ్చిందన్నారు.ఇందులోని యాక్టివ్ సెన్సార్ సిస్టమ్ రోడ్డుపై వాహనాల రద్దీని గమనించి ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అప్‌డేట్ చేస్తుందన్నారు.దీని వలన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జనాలు అనవసరంగా ఎక్కువ సేపు నిలిచే బాధలు తప్పుతాయన్నారు.ప్రస్తుతం ఇలాంటి అధునాతన ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను మహంకాళీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కమల్ మైదాన్,ఓల్డ్‌గ్యాస్‌మండీ, రాణి గంజ్,బైబిల్ హౌస్ సిగ్నల్స్ వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేసారు.ఈ మేరకు కొత్త ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు పనులను మంగళ వారం ఉపాశంకర్ పరిశీలించారు.

## సర్వేకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలి : నాగపూర్ణ



నార్సింగి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్.

**నార్సింగి, నవంబర్ 19 ప్రభాతవార్త :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు నార్సింగి మున్సిపల్ పరిధిలోని ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధి లోని గండిపేటలో జరుగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా నాగపూర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పతకాలను ఈ సర్వే వివరాల ఆధారంగానే వర్తింపచేస్తారని పేర్కొన్నారు. అర్హులైన వారికి పించన్లు, రేషన్ కార్డులు వంటివి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇన్యూమరేటర్లు ప్రతీ ఇంటిని వదులకుండా సర్వే చేయాలని, కుటుంబ సభ్యుల వివరాలన్నింటిని నమోదు చేయాలని సూచించారు. మీరు చేసే సర్వే ఆధారంగానే పేదలకు మేలు జరుగుతుందని, పక్కా సమాచారంను నమోదు చేయాలని తెలిపారు. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ అణారిన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని, వారి అభ్యున్నతికి అహర్నిషలు కష్టపడుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు రేయింబవళ్లూ కష్టపడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు గోపాల సునీతా గణేషన, వల్కె విజిత ప్రశాంత్ యాదవ్, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రాంచంద్రారెడ్డి**



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీజేపీ నేత చింతల రాంచంద్రారెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగులకు సహాయ పరికరాలు అందించే శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రాంచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని సాగర్ సొసైటీలో ఏర్పాటుచేసిన సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతల రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ఈనెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రసాద్ మల్టీప్లెక్స్ ఎదురుగా ఉన్న సరస్వతి విద్యామందిర్‌లో అర్హుల గుర్తింపు శిబిరం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో బీజేపీ నేతలు అమర్‌నాథ్, అట్లూరి రామకృష్ణ, వెంకటస్వామి, రాఘవరెడ్డి, శ్రావణ్, పందిర్ల ప్రసాద్, రామ్మోహన్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇళ్లలోనే తడి,పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలి

**- బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ హైదర్షాకోట్‌లో తడి,పొడి చెత్త వేరు చేయాలంటూ ప్రజలకు బుట్టలు అందజేస్తున్న దృశ్యం

**నార్సింగి, నవంబర్ 19 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ప్రజలంతా ఇళ్లల్లోనే తడి,పొడి చెత్తలను వేరు చేసి ఆటోలలో వేయాలని కమిషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ 5.వ,డివిజన్ వినాయకనగర్ కాలనీ, 6.వ,డివిజన్‌లోని పిఅండ్‌టీ కాలనీ, డిబ్లాక్‌లలో పర్యటించి తడి,పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే బుట్టలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆకుపచ్చ రంగు డబ్బాలో తడిచెత్త, నీలం రంగు డబ్బాలో పొడి చెత్త, హానికరపు చెత్తను ఎరుపు డబ్బాలలో వేయాలని సూచించారు. ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త, నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడ చెత్త, నీరు నిలువ ఉంటుందో అక్కడే విష జ్వరాలను వ్యాప్తి చేసే దోమలు, ఈగలు వృద్ది చెంది మన ఆరోగ్యంను దెబ్బతీస్తాయని హెచ్చరించారు. వ్యాధులు వచ్చిన తరువాత అవస్థలు పడేకన్నా ముందు జాగ్రత్తలు పాటించడం మంచిదని సూచించారు. స్వచ్ఛ మున్సిపల్ కార్పోరేషన్‌గా బండ్లగూడ జాగీర్‌ను నిలుపాలంటే ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించాలని కమిషనర్ శరత్‌చంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు కృష్ణ, లక్ష్మీనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పున:ప్రతిష్ట పూజ



బొడ్రాయి పున:ప్రతిష్ట కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు

**హైదరాబాద్, నవంబర్ 19,ప్రభాతవార్త:**
అంబర్‌పేట్ దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో అంబర్‌పేట్ బొడ్రాయి (నాభిశిల) పున:ప్రతిష్ట పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో గణపతి, నవగ్రహ, ధాన్యాది వాసం, ఫల,పుష్పదాతు, దూప, దాసి అదివాసాలు పూజలు జరిగాయి. ఈకార్యక్రమంలో అంబర్‌పేట్ దేవస్థాన సమితి అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి అర్జున్‌గౌడ్, కార్యదర్శి సుధాకర్, కార్యనిర్వాహాన కార్యదర్శి దోమకొండ కిశోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, ఛీప్ అడ్వైజర్, కె.దుర్గా ప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైరనమన్ గడ్డం లక్ష్మణ్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ పంజాల గిరిధర్‌గౌడ్, బొడ్రయి పున: నిర్మాణ కమిటీ కన్వీనర్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్, ప్రతినిధులు మోర రాములు, వి.మహేందర్‌రెడిడనపాల్గొన్నారు.



సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు



ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మైనంపల్లి



బోయిన్‌పల్లిలో ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు



ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న కూన శ్రీశైలం గౌడ్



అడ్డగుట్టలో ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు ఎస్.యాదగిరి తదితరులు



ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న కొలన్ హన్మంత్ రెడ్డి

# ఇందిరా గాంధీకి ఘనంగా నివాళులు

**కంటోన్మెంట్,నవంబర్ 19 ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ దేశంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు గరీబి హఠవ్ నినాదం ఇచ్చి పేదలందరిని ఆదుకునేందుకు ఎంతో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లాడి గౌరి శంకర్, డి.బి.దేవేందర్, ఎస్.వెంకటేశ్, చిర్రబోయిన వైష్ణవి, నాగినేని సరిత, సురవి శ్యాంసుందర్ రెడ్డి, చింతల వేణుగోపాల్ రెడ్డి, ముప్పిడి మధుకర్,మురళీ ముదిరాజ్, రంగ రవిందర్ గుప్త, నరేందర్, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ నగర్‌లో . . .**
ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని కంటోన్మెంట్ 2వ వార్డు ఇందిరమ్మ నగర్‌లో సీనియర్ కాంగ్రెస్ నేత శ్యామ్‌న్‌రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**న్యూ బోయిన్‌పల్లిలో...**
దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన గొప్ప యోధురాలు, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు జంపనప్రతాప్ తెలిపారు. ఇందిరా గాంధీ 107 జయంతిని పురస్కరించుకొని న్యూ బోయిన్ పల్లిలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. దేశానికి మొట్టమొదటి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరిక్రిష్ణ, రియాజ్, లడ్డూ, కుమార్, రాజు, ముఖేశ్, చోటూ, వందన, పద్మ, లత, సోనీ తదితరులు పాల్గొన్నారు.

**వీరాంజనేయ ఆలయంలో...**
కార్తీక మాస ఆకాశ దీప మహోత్సవాలను పురస్కరించుకొని కంటోన్మెంట్ 6వ వార్డు సీతారామ్‌పురంలోని వీరాంజనేయ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, అయ్యప్ప స్వాములు, సంతోష్, సాయికిరణ్ గౌడ్, మహేశ్, స్వరూప, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగుట్టలో..**
**అడ్డగుట్ట,నవంబర్ 19 ప్రభాతవార్త:** దేశానికి తొలి మహిళా ప్రధానిగా, ఉక్కుమహిళగా ఇందిరా గాంధీ పేరుగాంచిందని అడ్డగుట్ట వ్యవస్థాపక అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి తెలిపారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని అడ్డగుట్టలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆమె చేసిన సేలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వి.అరుణ, ఎల్.స్వరూప, సాలమ్మ, లక్ష్మి, రాంచందర్, పి.యాదగిరి, సమ్మయ్య, సరోజా తదితరులు పాల్గొన్నారు.

**బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాంలో**
**నిజాంపేట్, నవంబర్ 19, ప్రభాతవార్త:** ప్రపంచ ఉక్కు మహిళగా పేరుగాంచిన ధీశాలి స్వర్గీయ ఇందిరా గాంధీ అని, సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన కొనసాగించారని, ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాంలో పేదలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డా. అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ల పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, బేకు శ్రీనివాస్, గడ్డం రాజేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు లాయక్, గణేష్, పెరికె శివ, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మైనారిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

**ఓల్డ్‌అల్వాల్‌లో**
**అల్వాల్, నవంబరు 19 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు అల్వాల్‌లో ఘనంగా జరిగాయి. ఓల్డ్‌అల్వాల్‌లోని ఇందిరా గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉక్కు మనిషిగా దేశ ప్రజలకు ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని మైనంపల్లి తెలిపారు. నేటి తరం రాజకీయ నాయకులకు ఆమె ఆదర్శప్రాయురాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జితేందర్‌నాథ్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, నాగేశ్వరరావు, సూర్య కిరణ్ ఇతర నేతలు పాల్గొన్నారు.

**షాపూర్‌నగర్‌లో...**
**పేట్ బషీరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త :** భారతదేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి, ఉక్కు మహిళా, భారత రత్న, ఇందిరాగాంధి జయంతి సందర్భంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లోని తన నివాసంలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారిత కోసం ఇందిరాగాంధీ ఎంతగానో కృషి చేశారని, ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందని, ఇందిరాగాంధీ గొప్ప దార్శనికత కలిగిన నాయకురాలని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్ బుచ్చిరెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి జి ఐలయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్స్ బొబ్బరంగారావు, ఆరిఫ్, జి వరమ్మ, మరియు కాంగ్రెస్ నాయకులు మోతె శ్రీనివాస్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, చాంద్ పాషా, రమేష్ మంజూల్కర్, విజయ్ గుప్తా, కృష్ణ యాదవ్, గుమస్త మధుసూదన్, గౌరిశెట్టి శివ, షాకీర్, లాల్ మహమ్మద్, కే శంకర్, తోకల శ్రీను, మల్లం శ్రీను, జనార్ధన్, మోహన్ రావు, మక్బుల్ బాయ్, మురళి, వీరబాబు, అరుణ్, రఘు రెడ్డి, ఈ.ఆంజనేయులు ముదిరాజ్, గుబ్బల రమణ, సుబ్రహ్మణ్యం, బలరాం, పాటిల్, ప్రేమ్, రంగనాథ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రత్యేక ప్రదర్శన




కార్యక్రమంలో పాల్గొన్న శృతి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఐఎఎస్ రమేష్ కుమార్,సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

**చార్మినార్,నవంబరు 20 ప్రభాతవార్త :** ప్రపంచ హెరిటేజ్ వారోత్సవాలు సందర్భంగా మంగళవారం సాలార్‌జంగ్ మ్యూజియంలో శృతి ఫౌండేషన్ సహకారంతో భువనగిరి కోటపై ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు.శృతి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఐఎస్ రమేష్ కుమార్ ప్రత్యేక ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంటాక్ కన్వీనర్ అనురాధ రెడ్డి,సీనియర్ బిజెపి నాయకుల మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,సాలార్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్లు ఘనశ్యాం కుసుమ్,ఆర్.బి.నాయక్,సాలార్‌జంగ్ మ్యూజియం అసిస్టెంట్ కమాండెంట్ వి.పి.మురళీధరన్,ఎస్.సజ్జన్ సింగ్,ఎస్,ఎస్.ప్రసాద్‌తో పాటు మ్యూజియం ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ ప్రత్యేక ప్రదర్శన 25వ తేదీ వరకు కొనసాగుతుందని మ్యూజియం క్యూరేటర్ డాక్టర్ ఘనశ్యామ్ కుసుమ్ తెలిపారు.

## పేదలకు సిఎం సహాయ నిధి వరం : ఎమ్మెల్యే

**నార్సింగి, నవంబర్ 19 ప్రభాతవార్త :** సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరంగా మారిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం గండిపేట మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన డప్పు విజయలక్ష్మీకి రూ.32.వేలు, కొమురయ్యకు రూ.60.వేలు, రామేశ్వరం అక్కమ్మకు రూ.60.వేలు, వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన రేఖకు రూ.32.వేల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని, ఆపన్నహస్తం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి సహకార సంఘం చైర్మన్ తోల్‌కట్ట కృష్ణ, మాజీ ఎంపి పి తలారి మల్లేష్ ముదిరాజ్, కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు

## ముగిసిన సినిమాటిక్ ఎక్స్‌పో




సినిమాటిక్ ఎక్స్‌పో లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్న రమేష్ ప్రసాద్...

**హైదరాబాద్, నవంబర్ 19,ప్రభాతవార్త:**
సినిమా నైపుణ్యం మరియు సాంకేతిక ఆవిష్కరణల గురించి తెలియజేసేందుకు హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఏర్పాటుచేసిన సినిమాటిక్స్ ఎక్స్‌పో కార్యక్రమం ముగిసింది. ముగింపు వేడుకల్లో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సినిమాటిక్స్ ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన పలు రంగాల సాంకేతికతను తిలకించి నిర్వాహకులను ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సినీ రంగానికి విశేష సేవలందించిన పలువురు దిగ్గజాలకు సినీ హీరో సుధీర్‌బాబు, పీజీ విందా చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ గ్రూప్స్ చైర్మన్ రమేష్ ప్రసాద్‌కు సినిమాటిక్ ఎక్స్‌పో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందజేశారు. అనంతరం రెండు మిలియన్లకు పైగా ఆన్‌లైన్ ఓటింగ్‌తో ఫ్యాషన్, టెక్, ఫుడ్ వంటి 15 రంగాల్లో అసాధారణమైన కంటెంట్‌ను సృష్టించిన వారికి తెలుగు డీఎంఎఫ్ క్రియేటర్స్ అండ్ ఇన్‌ఫ్లుయెన్సర్స్ సంస్థ అవార్డులను అందించింది. ఈ సందర్భంగా సుదీప్ ఛటర్జీ, సత్యాంశు సింగ్, ఇంద్రగంటి మోహన కృష్ణ వంటి ప్రముఖ వక్తలు.. స్టోరీ టెల్లింగ్, సినిమాటోగ్రఫీ మరియు సినిమాల్లో సాంకేతిక పురోగతి వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమాన్ని సినీ దిగ్గజాలు రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా, కె.కె. సెంథిల్ కుమార్ సహా పలువురు ప్రముఖుల చేత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సినిమాటిక్స్ ఎక్స్‌పోకు అపూర్వ స్పందన వచ్చిందని భవిష్యత్‌లో తాము ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు.

## త్రిపుర ల్యాండ్‌మార్క్ దౌర్జన్యం

**-అక్రమాలు వెలుగులోకి తెచ్చిన విలేకరిపై దాడి**



దుండిగల్ సిఐ సతీష్‌కు ఫిర్యాదు చేస్తున్న విలేకర్లు

**దుండిగల్, నవంబర్ 19 ప్రభాతవార్త:** అక్రమాలు వెలుగులోకి తెచ్చిన విలేకరులపై దాడికి పాల్పడిన త్రిపుర ల్యాండ్‌మార్క్ నిర్మాణ సంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం(ఐజేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజుగౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బాధిత విలేకర్లతో కలిసి దుండిగల్ పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిపుర నిర్మాణం సంస్థ దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుకున్న తహసీల్దార్ సయ్యద్ మతీన్ తన సిబ్బంది, ఇరిగేషన్ అధికారులతో కలిసి సదరు ప్రాంతాలను పరిశీలించేందుకు వెళ్ళారు. అధికారుల సమాచారం మేరకు సదరు ప్రాంతానికి పలువురు విలేకర్లు వెళ్ళారు. అక్కడే ఉన్న యాజమాన్యం ఆగ్రహం వ్యక్తం చేస్తూ మన సంస్థపై వార్తలు రాస్తారా అంటూ తమ అనుచరులను పురమాయించడంతో వారు విలేకరి మద్దయ్యపై దాడి చేశారు. తహసీల్దార్ సమక్షంలోనే విలేకర్లపై దాడులకు పాల్పడడం దారుణమని పేర్కొన్నారు. చెరువులను కుంటలను కబ్జా చేస్తూ, అక్రమణలను వెలుగులోకి తెచ్చిన విలేకర్లపై పక్కా ప్రణాళికతో దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి హేయమైన చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. కార్యక్రమంలో వివిధ యూనియన్ల నాయకులు రవిచందర్, కొలిపాక వెంకట్, సాయిబాబా, విలేకర్లు లింగస్వామి, రామక్రిష్ణా రెడ్డి, రాజేందర్, రాజు, రణదేవ్, పాష, సాయి, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేతో ఆర్థిక స్థితిగతులు ప్రభుత్వానికి తెలుస్తాయి

**-డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి**



జీహెచ్ఎంసీ సిబ్బందితో వివరాలు తెలుసుకుంటున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

**తార్నాక, నవంబర్ 19 ప్రభాతవార్త:** ప్రభుత్వం తీసుకొచ్చిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి పేర్కొన్నారు. డిసీ సుభాష్ అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ చరిత్ర, సర్వే సిబ్బందితో వారు తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమగ్ర సర్వే చేసిన వివరాలను వారు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్వే కాని ప్రాంతాల్లో సర్వేను త్వరితగతిన పూర్తి చేసి అధికారులకు అప్పగించాలని డిప్యూటీ మేయర్ సూచించారు. సర్వేద్వారా ఎవరు భయపడాల్సిన పనిలేదన్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక స్థితి, ఉపాధి అవకాశాలు, విద్య స్థాయి, వారి జీవన విదానం వంటి వివరాలు పభుత్వానికి తెలుస్తాయని వారు తెలిపారు.

## నేత్రపర్వంగా కిన్నెర సంప్రదాయ కళల ఉత్సవం




సభలో ప్రసంగిస్తున్న రమణాచారి, ఓలేటి, ప్రభాకర్‌రావు, రఘురామ్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, నవంబరు 19 ప్రభాతవార్త :** కన్నతల్లినే మర్చిపోతూ గౌరవించలేని సమాజంలోనున్న ఈతరానికి మన ప్రాచీన శాస్త్రీయ కళలను మరిచిపోవడం వింతేమీకాదన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సంప్రదాయాలన్నింటికీ మూలమైందని జానపద సంస్కృతి అని, జానపదం మదినే కదిలించి కలిచివేస్తుందని, ఆ గొప్పదనం జానపద కళాకారుడికే దక్కుతుందన్నారు. కిన్నెర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.వి.నారాయణరావు శతజయంతి సంవత్సరం సందర్భంగా ఈ 4రోజుల సంప్రదాయ కళల ఉత్సవాన్ని ఆయనకు అంకితం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో భారతీయ ప్రాచీన కళలు తోలుబొమ్మలాట, బుర్రకథలు, జానపద నృత్యాలు, యక్షగానం, హరికథ కళలను ఉత్సవంలో ప్రదర్శిస్తున్నట్లు విశదీకరించారు. డా. ఓలేటి పార్వతీశం అధ్యక్షోపన్యాసంలో జానపదుల్లో ఉన్న ఎంతోమంది వీరుల ఆత్మత్యాగాల వల్లనే భారతదేశానికి స్వాతంత్ర్యం సాకారమైందని, జానపద కళాకారులది ప్రధానభూమిక అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ 47వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన జరిగిన 4రోజుల సంప్రదాయ కళల ఉత్సవం ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏపి, టీజి, కర్ణాటక రాష్ట్రాల జీఎం ధారాసింగ్‌నాయక్, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు డా. ఆర్.ప్రభాకరరావు, వేదవతిప్రభాకర్ దంపతులు, మద్దాళి రఘురామ్, జీవన్, రఘు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి కిన్నెర సంప్రదాయ కళల ఉత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈనాటి కళాప్రదర్శనల్లో గుస్సాడి, కొమ్ము కోయ, జానపద సంగీత నృత్యం తదితర ప్రదర్శనలు అద్భుతంగా జరిగి హాజరైన అశేషప్రేక్షకులను అలరించి ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ద్విచక్ర వాహన దొంగల ముఠా అరెస్ట్

**ముషీరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:** వివిధ ప్రాంతాలలో పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ముఠాను ముషీరాబాద్ పోలీసులు సోమవారం రాత్రి పట్టుకున్నారు. ముషీరాబాద్ ఎస్‌హెచ్‌ఓ రాంబాబు, డీఐ నదీమ్ హుస్సేన్‌లు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 9వ తేదీ భోలక్‌పూర్‌లో ఒక వ్యక్తి తన బైకు పోయిందని ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు భోలక్‌పూర్‌కు చెందిన మహ్మద్ సబుద్దీన్, మహ్మద్ ఇర్ఫాన్ అనే వ్యక్తులు పలు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను దొంగిలించి, కట్టర్‌తో వాటిని స్క్రాప్‌గా చేసి, మహ్మద్ అన్వర్ హుస్సేన్, మహ్మద్ మోయిన్ అనే స్క్రాప్ వ్యాపారులకు అమ్ముతూ ఉన్నారని కనుగొన్నారు. ముషీరాబాద్ పోలీసులు చాకచక్యంతో సబుద్దీన్, ఇర్ఫాన్, అన్వర్ హుస్సేన్‌లను పట్టుకుని వారి నుండి ఆరు బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఏ1 గా ఉన్న మహ్మద్ సబుద్దీన్ పై గతంలో అంబర్‌పేట, అల్లాపూర్, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లలో కూడా కేసులు నమోదయి ఉన్నాయని పోలీసులు తెలిపారు. నిందితులు ముగ్గురిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించామని, అదే విధంగా ఏ4గా ఉన్న మహ్మద్ మోయిన్ కోసం గాలిస్తున్నామని పోలీసులు వివరించారు.

### బోయిన్‌పల్లి బ్లేడు దాడి ఘటనలో 8మందికి జైలుశిక్ష

**కంటోన్మెంట్, నవంబర్ 19 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగిన బ్లేడు దాడి ఘటనలో ఏడుగురు యువకులు జైలుపాలయ్యారు. దీనికి సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిహార్ రాష్ట్రానికి చెందిన నితిన్, చందన్‌కుమార్‌లు బొలెరో వాహనాన్ని సింత డబ్బులతో కొనుగోలు చేసి బోయిన్‌పల్లి జీవీఆర్ గార్డెన్స్ వద్ద ఉన్న హోల్‌సేల్ ఆన్ వీల్ సంస్థలో పెట్టి నడుపుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో అదే సంస్థలో పనిచేస్తున్న బోయిన్‌పల్లి ఆనంద్‌నగర్‌కు చెందిన యువకులు అరవింద్, సాయి, తేజా, ఖాన్, ఫైజాన్, బన్నీలతో పాటు మరో ఇద్దరు యువకులు ఓ పార్సిల్ అందించే విషయంలో ఫోన్లో నితిన్, చందన్‌కుమార్‌లతో గొడవపడి దుర్భాషాలాడారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అరవింద్, సాయి, తేజా, ఫైజాన్, బన్నీ జీవీఆర్ గార్డెన్స్ ప్రాంతం వద్దకు చేరుకొని నితిన్,చందన్ కుమార్‌లను పిలిపించారు. వారు అక్కడికి రాగానే మాటామాటా పెరిగి గొడవ మరింత పెద్దదై ఒకరిని ఒకరు తోసుకున్నారు. ఈ ఘటనలో ఇరువురుకి గాయాలు అయ్యాయి. దీంతో కోపంతో రగిలిపోయిన సాయి తనవద్ద ఉన్న బ్లేడుతో నితన్, చందన్‌కుమార్‌లపై బ్లేడుతో దాడిచేసి పారిపోయారు. తీవ్రంగా గాయాలైన నితన్, చందన్‌కుమార్ బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దాడికి పాల్పడిన వ్యక్తితో పాటు అతనికి సహకరించిన అయిదుగురిని అదుపులోకి తీసుకుని విచారించి ఈ ఘటనలో ఫల్గుణి పరారితో ఉన్న మరో ఇద్దరిని మంగళవారం తెల్లవారుజామున అరెస్ట్ చేసి మొత్తం 8మంది యువకులకు న్యాయస్థానంలో హాజరుపరిచారు. దీంతో న్యాయస్థానం వీరికి జైలు శిక్షను ఖరారు చేసింది.

## ఎంఎస్ఎంఈ నుంచి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది : రామడుగు ప్రవీణ్



అవార్డులతో రామడుగు ప్రవీణ్, నవీన్, సత్యనారాయణ తదితరులు

**హైదరాబాద్, నవంబరు 19,ప్రభాతవార్త:**
భూసార పరీక్షలు నిర్వహించడంతోపాటు ఎలాంటి హానికర రసాయనాలు వాడకుండా దిగుబడులను పెంచడంతోపాటు ఆక్వా, పౌల్ట్రీ రంగాలలో బయో ఉత్పత్తులను తయారు చేస్తున్న తమ సంస్థకు ఎంఎస్ఎంఈ నుంచి అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని బయో ఫ్యాక్టర్ సిఓఓ రామడుగు ప్రవీణ్ అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ డిజిటల్ మార్కెటింగ్ హెడ్ నవీన్ కుమార్, సౌత్ ఇండియా సేల్ సేడ్ సత్యనారాయణ తో కలిసి మాట్లాడారు. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ డాక్టర్ అభిజిత్ రాయి చేతుల మీదుగా గ్లోబల్ గోల్డెన్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డులను తమ సంస్థ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ రెడ్డి అందుకున్నట్లు చెప్పారు. దేశంలోనే రసాయన రహిత వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడంలో బయో ఫ్యాక్టర్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. వచ్చే ఏడాది నాటికి దేశమని అన్ని రాష్ట్రాలలో తమ సంస్థ కార్యకలాపాలు నిర్వహించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. చిన్న చిన్న కమతాలలో వ్యవసాయం చేసుకునే వ్యవసాయదారులకు 16 రకాల పరీక్షల నిర్వహించి రాబోయే ఉపద్రవాలను ఎదుర్కొనేలా బయో ఉత్పత్తులను అందజేస్తున్నట్లు చెప్పారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**యాకుత్‌పుర,నవంబరు 19 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా 20వ తేదీ బుధవారం 10 నుంచి 12 గంటలు వరకు మైసమ్మ, ఫలక్‌నుమా ఓహెచ్ ఫీడర్ల పరిధులలో,ఫలక్‌నుమా,యూసుఫియన్ కాలనీ ఫీడర్ల పరిధులలో 12 నుంచి 2 గంటలు వరకు,సలాల,పీలి దర్గా,ఇంద్రానగర్,వట్టెపల్లి ఫీడర్ల పరిధులలో 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు సిబిడి అధికారులు తెలిపారు.చందూలాల్ బారాదరి,ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ఫీడర్ల పరిధులలో 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు,మోచీ కాలనీ ఫీడర్ పరిధిలో 2 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరా ఉండదని చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అక్బర్ తెలిపారు.

## పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది

### - ఎమ్మెల్యే దానం నాగేందర్..



డైరెక్టర్ మస్రత్ సుల్తానాను సన్మానిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ .

**మలక్ పేట ,నవంబర్ 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మస్రత్ సుల్తానా నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే దానం నాగేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలియజేయగా, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం డైరెక్టర్ మస్రత్ సుల్తానా మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి పా టుపడుతామని పేర్కొన్నారు. రైతులకు మంచి గిట్టుబాటు ధరలు ఇప్పించడానికి కృషి చేస్తామని తెలిపారు.

### మెయింటెనెన్స్‌లో రూ .25 లక్షలకే చేస్తాం : పోల్కం శ్రీనివాస్



టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కులకు జలమండలి సమస్యలను గురించి వివరిస్తూన్న పోల్కం శ్రీనివాస్

**మలక్ పేట ,నవంబర్ 19, ప్రభాతవార్త :** జలమండలి విభాగంలో రూ.50 లక్షల ఎఎంఎస్ టెండర్ ను మెయింటెనెన్స్ లో రూ.25 లక్షలకే చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రెటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. జలమండలి కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులను ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలమండలిలో ఏ ఎం ఎస్ టెండర్ విధానాన్ని పొడిగించకుండా తక్షణమే రద్దు చేయాలని కోరారు. తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగిన పాత విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. రూ 50 లక్షల ఏ ఎం ఎస్ టెండర్ ను మెయింటినెన్స్ లో రూ.25 లక్షలకే చేస్తామని జలుమండలి కాంట్రాక్టర్లు అగ్రిమెంట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ కుమార్, విక్రమ్, వినయ్ రాజ్, ఆదిమూలం శంకర్ ,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు .

### మునగనూర్ పరిధిలో వరల్డ్ టాయిలెట్ డే"ఏర్పాటు

### - చైర్‌పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి



**తుర్కయంజాల్ నవంబర్ 19 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మునిసిపాలిటీ మునగనూర్ 15వ.వార్డు పరిధిలో "వరల్డ్ టాయిలెట్ డే " ను మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ సంధర్భంగా చైర్ పర్సన్, మున్సిపాలిటీ సిబ్బంది పాత ఆటో మరియు ఇతర వస్తువులతో తయారు చేసిన " స్త్రీ టాయిలెట్" ను ప్రారంభిచారు. అనురాధ మంగళవారం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని, బహిరంగ మల మూత్ర విసర్జనను నివారించాలని కోరారు. మహిళలను ఆత్మగౌరవంగా ఉంచటమే తమ లక్ష్యమన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని స్త్రీ బయో టాయిలెట్లను త్వరలో ప్రారంభిస్తామని ఈ సంధర్భంగా అన్నారు. అనంతరం మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారి 107వ.జయంతి సందర్భంగా, వారి విగ్రహాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నక్క సువర్ణ రాజు, దోమలపల్లి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సీపీఐ శతవసంత ఆవిర్భావ దినోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న యాదిరెడ్డి

**హయత్‌నగర్, నవంబరు 19 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తోందని పార్టీ రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. పార్టీ జెఎన్ఎన్‌యుఆర్ఎం శాఖ ఇంఛార్జీ కేతరాజు నరసింహ ఆధ్వర్యంలో కాలనీలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధిపై దృష్టిసారించాలని శాఖ ప్రతినిధులకు సూచించారు. ఈక్రమంలో పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని, పార్టీ శతవసంత(100 సంవత్సరాల) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో నిర్వహించనున్న భారీ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అనుబంధ ప్రజాసంఘాలు ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మహిళా సంఘాలు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నాగవల్లి యాదగిరి, సీనియర్ నాయకులు ఐతరాజు బిక్షపతి, వేముల శ్రీనివాససాగర్, మహిళా సంఘం నాయకులు కామిల్ల చందన, ఏనుగంటి లక్ష్మి, పానుగంటి పర్వతాలు పాల్గొన్నారు.

## పోల్కం వెంకటేష్‌కు ఘన నివాళి

**మల్కాజిగిరి నవంబరు19,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోల్కం వెంకటేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన సంతాప సభకు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రేమ్ వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్,ఎస్ ఆర్ ప్రసాద్,బాబు, సత్యనారాయణ,రాందాస్ సంతోష్ ముదిరాజ్,సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్ రంగ విజయ్ కుమార్ నాగరాజు బాలరాజు యాదవ్ శ్రీరామ్ కన్నా తోపాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చౌకి రవికుమార్, బాబు శ్రీనివాస్ తదితరులు



మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మల్కాజ్గిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామ చౌరస్తాలో ఇందిరాగాంధీకి నివాళులర్పిస్తున్న నాయకులు



తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ తదితరులు



చైతన్యపురిలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మహేందర్‌యాదవ్



క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి



ఉప్పల్‌లో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నేతలు



బడంగ్‌పేట్ సర్కిల్‌లో ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న మేయర్ పారిజాత, గడ్డిఅన్నారం మార్కెట్ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి తదితరులు

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి...నాయకుల నివాళులు

### వృద్ధాశ్రమానికి తమ వంతు సహాయ సహకారాలు : ప్రవీణ్

**మలక్ పేట, నవంబర్ 19, ప్రభాతవార్త:** వృద్ధాశ్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని లండన్ క్రోయి డన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ పేర్కొన్నారు. వనస్థలిపురంలోని వృద్ధాశ్రమానికి ఆయన విచ్చేసి వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్దులు, వయోవృద్ధులను కలిసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వృద్ధుల సంక్షేమం కోసం ఆశ్రమ నిర్వాహకులు పెద్ది శంకర్ కు అసోసియేషన్ తరపున రూ. 30 వేల విరాళాన్ని ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మరిన్ని సదుపాయాలు కల్పించి ,వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. లండన్ లోని ఎన్నారైలు అందజేసిన సహాయ, సహకారాలకు వృద్ధాశ్రమ నిర్వాహకులు పెద్ది శంకర్ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోల్కం ప్రశాంత్, నాగ మోహన్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా : మైనంపల్లి



**మల్కాజిగిరి నవంబరు19,ప్రభాతవార్త :**
జర్నలిస్టులకు అండగా ఉంటానని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఇటీవల మార్నింగ్ వాకింగ్ కు వెళ్లిన మౌలాలి మరియు గౌతమ్ నగర్ ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి విలేఖరి లక్ష్మారెడ్డి ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగి గాయాల పాలై ఈసీఐఎల్ లోని సూర్య ఆర్థో హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు మంగళవారం లక్ష్మారెడ్డి నీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్పందించి తక్షణ సహాయం 50 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, మరియు మల్కాజ్గిరి బి బ్లాక్ అధ్యక్షుడు టీ వెంకటేష్ యాదవ్ 10,000 రూపాయలను ఆర్థిక సహాయంగా లక్ష్మారెడ్డికి అందజేశారు పూర్తిగా అండగా ఉండాలని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్,రాందాస్ సంతోష్ ముదిరాజ్,వెంకటేశ్వర్ రావు,చంకు శ్రీనివాస్,వినోద్ యాదవ్, లక్ష్మీ కాంత్ రెడ్డి, షకీల్,ఇస్త్రారి,కన్నా తదితరులు పాల్గొన్నారు.

### ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో సామూహిక గణపతి హోమం



గణపతి హోమం నిర్వహిస్తున్న అర్చకులు

**సైదాబాద్, నవంబరు 19 ప్రభాతవార్త:** సంకష్ట హర చతుర్థిని పురస్కరించుకుని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ వేద పండితులు ఆర్.చంద్రకాంత్ శర్మ, అర్చకులు కె.సంతోష్ కుమార్‌ల ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక గణపతి హోమం నిర్వహించారు. కాగా దేవాలయ పాలక మండలి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడినందున ఔత్సాహికులు ప్రకటన వెలువడిన 20 రోజుల లోపు దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమీషనరుకు నిర్ణీత ప్రొఫార్మలో దరఖాస్తు చేసుకోవాలని దేవాలయ కార్యనిర్వాణాధికారి లావణ్య తెలిపారు.

## ఘనంగా అశ్వత్థ లక్ష్మీనారాయణ కళ్యాణం



పూజలో పాల్గొన్న చిలుక ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, నవంబర్ 19 ప్రభాతవార్త:**
ఆర్కేపురం ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్, సరూర్‌నగర్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఆర్కేపురం పార్కులో కార్తీకమాసం సందర్భంగా శ్రీ అశ్వత్థ లక్ష్మీ నారాయణ కల్యాణ మహోత్సవము భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మశ్రీ శ్రీనివాసగురుమూర్తి ఆధ్వర్యంలో గోపూజ, ఉసిరిచెట్టు పూజ, రావి, వేపచెట్లను సాక్షాత్ శ్రీవిష్ణుమూర్తి, లక్ష్మీఅమ్మవారి స్వరూపంగా భావిస్తూ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిలుక ఉపేందర్‌రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం సుమారు 900 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సొసైటీ ప్రధానకార్యదర్శి రామారావు, రమేష్‌బాబు, ఉదయభాను, మునిపల్లె శ్రీనివాస్, ఆంజనేయప్రసాద్, శ్రవణ్, నీలిమ, రాధ, అన్నపూర్ణ, స్వప్న, అర్చన, రాణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన ఈదమ్మమాత బ్రహ్మోత్సవాలు



హోమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, నవంబర్ 19 ప్రభాతవార్త:**
ఈదమ్మామాత అనుగ్రహముతో అందరూ సంతోషంగా ఉండాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. నాగోల్‌లోని శ్రీఈదమ్మమాత తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభం కాగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్వాహకులు కృష్ణ, చుకయ్య, శంకర్, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, మధు, కార్తిక్, విజయ్, సంజీవ్, విఘ్నేష్, చైతన్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు చేయూతనివ్వడమే లక్ష్యం



పూర్వ విద్యార్థుల సమ్మేళనమైన దృశ్యం

**కుషాయిగూడ,నవంబర్ 19 ప్రభాతవార్త:** ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్యకు పేదరికం శాపం కాకూడదని కోనూరు జెడ్ పి హెచ్ ఎస్ 1976 పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు కొండోజు హనుమయ్య, చిలువేరు సుదర్శన్లు పేర్కొన్నారు. కూనూరు, జనగామ, వరంగల్, పూర్వ విద్యార్థుల ఆత్మీయ స్వర్ణోత్సవ సమ్మేళనం 48 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీలో గల విశ్వకర్మ ట్రస్ట్ కాప్రా భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి అట్టి నిధులతో నిరుపేద విద్యార్థులందరికీ ఉన్నత విద్యలు అందుకోవడానికి సహకారం అందించడానికి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండోజు హనుమయ్య, చిలివేరు సుదర్శన్, జి.సత్యనారాయణ, దామోదర్, పూర్వ విద్యార్థులు రాజారాం, ఆగయ్య, నరసయ్య, రాజయ్య, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర రెడ్డి, చిన్న యాదగిరి, పెద్ద యాదగిరి పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయాలి : మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో బేటి అయిన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు

**ఉప్పల్, నవంబరు 19 ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా పరిధిలో ఆరోగ్యశ్రీ పథకం సక్రమంగా అమలు కావడం లేదని, పథకం అమలుకు తగు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రును కలిసి పలు సమస్యలు విన్నవించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయడం లేదని, అనేక బస్తీలలో అంగన్‌వాడి సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పేదల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన జిల్లాలో నత్తనడకన సాగుతుందని, అధికారులు తగు శ్రద్ద తీసుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, ఇండ్లు మంజూరు కాక ముందే ప్రైవేటు వ్యక్తులు దరఖాస్తులు ఎలా సేకరిస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. దీనిపై కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## విద్యార్థుల కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు: లయన్ మహేందర్‌రెడ్డి



విద్యార్థుల కంటి శిబిరాన్ని ప్రారంభించిన లయన్ మహేందర్‌రెడ్డి: చిత్రంలో సిల్వర్ డ్రాప్స్ ఛైర్మన్ శ్రీనివాసరావు తదితరులు

**సరూర్‌నగర్, నవంబర్ 19 ప్రభాతవార్త:** విద్యార్థుల కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని లయన్స్ క్లబ్ రీజియన్ ఛైర్మన్ లయన్ ఎ.మహేందర్‌రెడ్డి సూచించారు. బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ సిల్వర్ డ్రాప్స్ హై స్కూల్‌లో మంగళవారం రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిల్వర్ డ్రాప్స్ విద్యా సంస్థల ఛైర మన్ జె.శ్రీనివాసరావుతో కలిసి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న ఈ కాలంలో విద్యార్థి దశలోనే పిల్లలు కంటి సమస్యలతో బాధపడుతున్నారనీ అయితే వారికి క్రమం తప్పకుండా కంటి పరీక్షలను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మేరకు పాఠశాలల్లో తరచుగా కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. కాగా ఈ శిబిరంలో 250 మంది విద్యార్థులతో పాటు 50 మంది తల్లిదండ్రులకు వైద్య బృందం ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ శాలివాహన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ ముప్పారపు శ్రీనివాస్, సేవా కార్యక్రమాల ఛైర్‌పర్సన్ పిడిజి గోవింద్ రాజ్‌కందా, లయన్ జె.శ్రీనివాసరావు, లయన్ శ్రీనివాస్‌రెడ్డి, లయన్ ఎం.మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఘనంగా చండీహోమం



శ్రీ నల్ల పోచమ్మ ఆలయం విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న శ్రీ భారత నరసింహాస్వామిజీ దృశ్యం.

**ఉప్పల్, నవంబరు 19 ప్రభాతవార్త :** రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లోని శ్రీ త్రిశక్తి నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహ, శిఖర, కలశ, ధ్వజ ప్రతిష్టా మహోత్సవాలలో భాగంగా మంగళవారం చండీహోమం నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ గడ్డం సాయికిరణ్, అధ్యక్షుడు ఆవుల సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ యండపల్లి సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల అనిల్‌గౌడ్, కోశాధికారి ఎడమ నవీన్‌రెడ్డి, హనుమంతరావు, పిసరి శంకర్, వెంకట్‌గుప్త, మల్లేష్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, తోట శ్రీనివాస్, చెల్లోజు ఎల్లాచారి, వేద పండితులు, దేవాలయ ముఖ్య సలహాదారులు మహదేవభట్ల లక్ష్మణ ప్రసాద శర్మ, వైధిక కార్య నిర్వహకులు కొడకండ్ల రాధాకృష్ణశర్మ, కూచి వంశీకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయం వద్ద చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ భారత నరసింహాస్వామిజీ పాల్గొన్నారు. ఆలయం కమిటి నేతలు స్వామీజీని సత్కరించారు. అదే విధంగా బుధవారం ప్రాసాదస్నపనం, ప్రాసాద వాస్తు శాంతి, రత్నకళాన్యాసములు ఉంటుందని, ఈనెల 21న శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ చే ప్రాణ ప్రతిష్ట ఉంటుందని తెలిపారు. 22న బోనాల ఉత్సవాలు, 23న ఫలహార బండి ఊరేగింపు ఉంటాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## తార్నాక ఎర్రగుంట చెరువు పునరుద్దరణ పనులు ప్రారంభం



జేసీబీతో చెరువు పునరుద్దరణ పనులను చేపడుతున్న హైడ్రా సిబ్బంది

**తార్నాక, నవంబర్ 19 ప్రభాతవార్త:** స్థానిక అసోసియేషన్ల వినతితో గత వారం రోజుల క్రితం తార్నాక ఎర్రగుంట చెరువును హైడ్రా కమీషనర్ రంగనాథ్ సందర్శించారు. సుందరీకరణ పనులను చేపట్టాలని లేకుంటే చెరువు భూమి మొత్తం కబ్జాకు గురౌతుందని ఆయనకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే సుమారు 20 ఎకరాలకు పైగా కబ్జాకు గురైందని ఆయనకు వివరించారు. అందుకు స్పందించిన కమీషనర్ రంగనాథ్ వారంలోపే చెరువు పునరుద్దరణ పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. మారెడ్‌పల్లి మండల రెవెన్యూ సిబ్బంది. హైడ్రా సిబ్బంది, ఇరిగేషన్, డీఆర్ఎఫ్ సిబ్బంది మంగళవారం రెండు జేసీబిలతో చెరువును అభివృద్ధి చేసేందుకు పనులను ప్రారంభించారు. ఈ పనులను ఇరిగేషన్ ఏఈ సుధీకర్ స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. మొదట 5.9 ఎకరాల స్థలంలో గతంలో మార్కింగ్ చేసిన ప్రాంతంలో అభివృద్ది పనులను చేయనున్నట్లు ఏఈ చెప్పారు. త్వరలో హైడ్రా ఆదేశాలతో త్వరలో ఎఫ్‌టిఎల్‌ను నిర్ధారించి ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ నాయకులు ఎంగల యాదగిరి తదితరులు

**సరూర్‌నగర్, నవంబర్ 19 ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను, మాలల ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో డిసెంబర్ 1వ తేదీన సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సీనియర్ దళిత నాయకుడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నేత ఎంగల యాదగిరి కోరారు. కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం మాలల సింహగర్జన సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పలువురు దళిత నేతలు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నేతలతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాలల సింహగర్జనకు వేలాదిగా తరలిరావాలని కోరారు.

### మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి: జైపాల్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, నవంబర్ 19 ప్రభాతవార్త:**
మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసేవరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ జోన్ మున్సిపల్ సంఘం అధ్యక్షులు జే.యాదమ్మ , ప్రధానకార్యదర్శి ఎం.మదిలేటి ఆధ్వర్యంలో హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యకు మంగళవారం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు కనీస వేతనాలు రూ.26వేలు అమలు చేయాలన్నారు

### కార్తీక వన భోజనాల కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి..



కార్తీక వన భోజనాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి..

**నేరెడ్‌మెట్,నవంబర్19,ప్రభాతవార్త:** సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్ ఏబిసి లాఫింగ్ క్లబ్ సభ్యులు, సరింత డెంటల్ కేర్ ఆసుపత్రి డైరెక్టర్ సరిత శీలం రాంపల్లిలోని ఫాం హౌస్‌లో ఏర్పాటు చేసిన కార్తీక వన భోజనాల కార్యక్రమంలో వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో లాఫింగ్ క్లబ్ అధ్యక్షులు వెంకటాచారి, కార్యదర్శి నాగేశ్వర్ రావు, సుధాకర్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 22న మాల సమ్మేళనం విజయవంతం చేయాలి

**నేరెడ్‌మెట్,నవంబర్19,ప్రభాతవార్త:**
డిసెంబర్ 1వ తేదీనా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మల్కాజిగిరి నియోజకవర్గ మాల సంఘం నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం నేరెడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాలల సింహగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాలలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని, మాలల ఐక్యత చాటడం కోసం మాలలు తరలిరావాలన్నారు. ఈ నెల 22వ తేదీనా నేరెడ్‌మెట్ అంబేద్కర్ భవన్‌లో జరిగే మాల సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.